ఎల్ఎల్ఎం పరీక్ష వాయిదా

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 1: ఓయూ పరిధిలో ఈనెల 9న జరగాల్సిన ఎల్ఎల్ఎం పరీక్షను వాయిదా వేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు జరగాల్సిన పరీక్షను తిరిగి ఈనెల 12న నిర్వహించనున్నట్టు చెప్పారు. పరీక్ష కేంద్రం, సమయంలో ఎటువంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు.

ఎంఏ పరీక్ష తేదీల ఖరారు

ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ ఇంటర్నేషనల్ స్టడీస్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 6వ తేదీ నుంచి, ఎమ్మెస్సీ అప్లైడ్ న్యూట్రిషన్, ఎమ్మెస్సీ స్పోర్ట్స్ న్యూట్రిషన్ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 14వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ఎలక్ట్రికల్ గోదాంలో అగ్నిప్రమాదం

బేగంపేట్, నవంబర్ 1: దీపావళి పండుగ వేళ బాణాసంచా కాలుస్తున్న సమయంలో నిప్పు రవ్వలు పడి ఓ గోదాంలో మంటలు చెలరేగాయి. ఈ సంఘటన సికింద్రాబాద్ మహంకాళి పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాష్ట్రపతి రోడ్డులోఉన్న రమేశ్ ఎలక్ట్రికల్ గోదాంలో జరిగింది. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది, మహంకాళి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని రెండు ఫైర్ ఇంజన్ల సహాయంలో మంటలను ఆర్పివేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్రపతి రోడ్డులోని ఎలక్ట్రికల్ గోదాంలో పెద్ద ఎత్తున సామగ్రి, అట్ట పెట్టెలను నిల్వ చేశారు. గురువారం దీపావళి నేపథ్యంలో అక్కడి స్థానికులు కొందరు బాణాసంచా కాలుస్తుండగా ప్రమాదవశాత్తు నిప్పు రవ్వలు గోదాంలో పడి మంటలు చెలరేగాయి. దీంతో స్థానికంగా ఉన్న దుకాణదారులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న మహంకాళి ఇన్‌స్పెక్టర్ పరశురాం, అగ్ని మాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని చెలరేగిన మంటలను పూర్తిగా ఆర్పివేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వెలుగుల కేళి.. దీపావళి

● ఘనంగా దివ్వెల పండుగ వేడుకలు

ఎమ్మెల్యే తలసాని ఇంటిలో వేడుకలు..

బేగంపేట్: రాంగోపాల్‌పేట్, బేగంపేట్‌లోని డివిజన్లలో ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. దీపావళి సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కుమారుడు సాయి కిరణ్‌మాదవ్, మనవడు తారక్‌యాదవ్‌లతో మనవడితో కలిసి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ బాణాసంచా కాల్చారు. ఈ క్రమంలో సనత్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు, అభిమానులకు ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే తలసానికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి

సికింద్రాబాద్, నవంబర్ 1: దీపావళి పండుగను సికింద్రాబాద్‌లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురికి మిఠాయి పంచి పెట్టారు. పలు ప్రాంతాల్లో వ్యాపార సముదాయాలను అలంకరించి పూజలు నిర్వహించారు. వేడుకలు కనుల పండువగా జరపుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు.

బీఆర్ఎస్ సికింద్రాబాద్ సీనియర్ నాయకుడు గరికపాటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్‌ను కలిశారు. టకారాబస్తీలోని ఎమ్మెల్యే నివాసానికి పలువురు నాయకులు తరలివెళ్లి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రవి, నవీన్, కిరణ్ పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్‌ను సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్, టీపీసీసీ సెక్రెటరీ జీడీ అమర్నాథ్‌గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సీతాఫల్‌మండి రెయిన్‌బో హోమ్‌లో నాయకులు అనాథ పిల్లల నడుమ దీపావళి ఘనంగా జరుపుకున్నారు. టీం వీ ఫర్ యూ ఫౌండేషన్ అధ్యక్షురాలు భానుమతి సుంకరి ఆధ్వర్యంలో రెయిన్‌బో అనాథాశ్రమంలో దీపావళి సందర్భంగా పిల్లలకు మిఠాయి బాక్సులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మేకల సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి, ప్రతాప్, కటుకూరి ప్రకాశ్, కన్నాభిరామ్, దేవుడు కుమార్, ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కిరణ్, ప్రధాన కార్యదర్శి రామ్ సుంకరి, కార్యదర్శులు వినయ్‌కుమార్, శివరాం, గురుశేఖర్, నాగరాజు, మణికంఠ పాల్గొన్నారు.

బేగంపేట్: రాంగోపాల్‌పేట్ డివిజన్ ఎంఐఎం నాయకుడు అశోక్ శుక్రవారం ఓల్డ్‌సిటీలో హైదరాబాద్ ఎంపీ అసుదుద్దీన్ ఓవైసీని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయి బాక్స్ అందజేశారు.

కంటోన్మెంట్: కంటోన్మెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలందరూ అంబరాన్నంటేలా వేడుకలు నిర్వహించారు. రకరకాల పూల అలంకరణలో.. విద్యుత్ దీప కాంతుల్లో ప్రతిఇల్లూ శోభాయమానంగా వెలిగిపోయింది. ఆడపడుచులందరూ లక్ష్మి పూజలు, కేదారీశ్వర వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. దీంతో పాటు ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు కుటుంబసభ్యులతో కలిసి దీపావళిని జరుపుకున్నారు. బాణాసంచా దుకాణాలతో పాటు వస్త్ర, మార్కెట్ దుకాణాల వద్ద కస్టమర్ల కొనుగోళ్లతో సందడి వాతావరణం నెలకొంది. బోర్డు సీఈఓ మధుకర్ నాయక్‌కు ఎమ్మెల్యే శ్రీగణేశ్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో పాటు శానిటేషన్ విభాగం అధికారి దేవేందర్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌ను కలిసి శుభాకాంక్షలు చెప్పారు. అదేవిధంగా కంటోన్మెంట్ బోర్డు సీఈఓను బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నివేదితతో కలిసి బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు పాండుయాదవ్, లోక్‌నాథం, నళిని, అనిత, నేతలు శ్రీకాంత్, సాయికిరణ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బోయిన్‌పల్లి సీఐ లక్ష్మీనారాయణరెడ్డి, వీఆర్ ఆసుపత్రి ఎండీ నందకిషోర్, హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రకాశ్ భాటియా, అజిత్ కళ్యాణ్, ప్రేమ్ ముదిరాజ్, జహంగీర్‌గౌడ్, పుట్టి నర్సింహ, రామారావు, నరేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అమీర్‌పేట్: అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అమీర్‌పేట్ ప్రధాన కార్యదర్శి సంతోష్ మణికుమార్‌తో పాటు కూతురు నర్సింహ, కట్టా బలరామ్ పాల్గొన్నారు.

సీడబ్ల్యూసీ సభ్యులు పవన్ ఖేరా సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమతో కలిసి బల్కంపేటలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ ఎస్.రవీందర్‌గౌడ్, నివేదిత దంపతులు నిర్వహించిన సమ్మేళనంలో పాల్గొన్నారు.

బన్సీలాల్‌పేట్: దీపావళి సందర్భంగా సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి బన్సీలాల్‌పేట్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, మహేందర్‌గౌడ్, ముక్క శ్రీను, రవి శుభాకాంక్షలు తెలిపారు.

అనాథలు, నిరాశ్రయులతో దీపాలను వెలిగించి, దీపావళి వేడుకలు నిర్వహించామని పద్మారావునగర్‌లోని స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్‌కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని తెలిపారు. వారికి మిఠాయి పంచి, భోజనం సమకూర్చామని రు తెలిపారు.

చిక్కడపల్లి: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్‌కు పలువు కాంగ్రెస్ నాయకులు కలిసి దీపావళి వుభాకాంక్షలు తెలిపారు. గుండు జగదీశ్ బాబు, పాశం అనిల్‌కుమార్ యాదవ్, శీలం సత్యనారాయణ, సురేశ్‌యాదవ్, బాబురావు, భీమ్‌యాదవ్, సురేశ్ తదితరలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహను శుక్రవారం బీఆర్ఎస్ నాయకుడు నితిన్ ఆయనను కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావును కలిసి స్వీట్లు ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

బోయిన్‌పల్లిలోని తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి

అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశానికి ఆహ్వానం

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను సమావేశానికి రావాలని కోరుతున్న సుధాకర్, తదితరులు

చిక్కడపల్లి, నవంబర్ 1: మూసీ బాధితుల సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని అధికార, ప్రతిపక్ష నేతలను ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ కోరారు. పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 4న సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మూసీ బాధితుల సమస్యల శాశ్వత పరిష్కారానికి అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్సీ కోదండరాం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బి.వినోద్‌కుమార్, టీడీపీ నాయకుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, బీజేపీ, ఎంఐఎం నేతలను కలిసి సమావేశానికి ఆహ్వానించారు.

ఎర్రగడ్డ, ఈఎస్ఐ ప్రధాన రహదారిపై ఉన్న మోడల్‌కాలనీకి మరింత గుర్తింపు తెచ్చే విధంగా కాలనీవాసులు నిర్మించిన కాలనీ ముఖద్వారాన్ని నిర్మాణ దాత, కాలనీ అధ్యక్షుడు సారిపల్లి కొండల్‌రావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆసుపత్రుల దగ్గర అన్నార్తుల ఆకలి తీర్చడంలో కాలనీ ప్రతినిధులు నిర్వహిస్తున్న మానవ సేవా ట్రస్ట్ ప్రజల్లో గుర్తింపుతో పాటు కాలనీకి మంచి పేరు తెచ్చిపెట్టిందన్నారు. ప్రధాన కార్యదర్శి డి.బుచ్చిబాబు, ఉపాధ్యక్షుడు జేఎస్టీ శాయితో పాటు కాలనీకి చెందిన కృష్ణ శాస్త్రి, రమణ, అమూల్య తదితరులు పాల్గొన్నారు. – **అమీర్‌పేట్, నవంబర్ 1**

ముషీరాబాద్‌లో దీపావళి వేడుకలు జరుపుకుంటున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నాయకులు జయసింహా, శివముదిరాజ్ తదితరులు – **ముషీరాబాద్, 1:**

ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి



అవగాహన కార్యక్రమంలో ఏసీపీ ఎన్.వెంకటేశ్వర్లు

చిక్కడపల్లి, నవంబర్ 1: ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. నగర కమిషనర్ సీవీ ఆనంద్, ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ ఆదేశాల మేరకు చిక్కడపల్లి అరోరా పీజీ కాలేజీ విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు, నివారణ అంశంపై అవగాహన నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ యువత ట్రిపుల్ రైడింగ్ చేస్తూ ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. ఎక్కువగా యువత ఓవర్ స్పీడ్, రాంగ్‌రూట్, సిగ్నల్ జంపింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నారని తెలిపారు. మోటార్ వెహికల్ చట్ట ప్రకారం రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేస్తే శిక్షకు అర్హులని, ఆరు నెలల జైలు శిక్ష లేదా రూ.1000 జరిమానా విధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుహాసిని, చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వీరేశం, ఎన్‌వైకేఎస్ డైరెక్టర్ కుష్బూగుప్తా, ఎస్సై పెంటాగౌడ్, టీటీఐ సిబ్బంది శ్రీకృష్ణ, అబ్దుల్ మాజిద్, హెచ్‌జీ అధికారి, సాధిక, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

వెలుగు నింపేది విద్యుత్ సంస్థ

యాదగిరి దంపతులను సన్మానిస్తున్న ఏసీఈ వెంకన్న

చిక్కడపల్లి, నవంబర్ 1: పూరిగుడిసె నుంచి భవనాల వరకు అందరి ఇండ్లలో వెలుగును నింపేది విద్యుత్ సంస్థ అని ఆ సంస్థ సెంట్రల్ సర్కిల్ ఎస్ఈ వెంకన్న అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అజామాబాద్ విద్యుత్ అకౌంట్స్ అసిస్టెంట్స్ అధికారి (ఏఏఓ) వి.యాదగిరి ఉద్యోగ విరమణ సభను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకన్న మాట్లాడుతూ అంకిత భావంతో పని చేసే ఉద్యోగులకు సంస్థలో, ప్రజల్లో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా యాదగిరి దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అజామాబాద్ డీఈ కమాల్‌కుమార్, చంద్రడు, ఏవోలు కురుణాకర్, ఏఈ శ్రీకాంత్, ఎస్ఏఓ సమ్మయ్య, నారాయణగూడ ఏఈ రాజేశ్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికై ఉద్యమిద్దాం

హిమాయత్‌నగర్, నవంబర్ 1: కార్మికుల సమస్యల పరిష్కారానికై ఉద్యమిద్దామని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్ రాజ్ పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్ఎన్ రెడ్డి భవన్ ఎదుట జెండాను ఆవిష్కరించి సభ నిర్వహించారు. ఏఐటీయూసీ పోరాటాలు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి ఎన్నో కార్మిక చట్టాలను అమలు చేయించిందన్నారు. త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా సవరించిన కేంద్ర ప్రభుత్వంపై బలమైన పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఐక్య ఉద్యమాలతో ప్రభుత్వ సంస్థలు, చట్టాల అమలు, హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.ప్రేంపావని, రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం, కమతం యాదగిరి, పానుగంటి పర్వతాలు, శ్రీనివాస్, పి.వెంకటయ్య, బి.కిషన్, జైపాల్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, ఉమర్‌ఖాన్, రమేశ్ పాల్గొన్నారు.

ఫంక్షన్‌హాల్‌ను పరిశీలించిన కార్పొరేటర్

సీతాఫల్‌మండిలోని మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌ను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, నవంబర్ 1: ప్రజల నుంచి తమకు వస్తున్న ఫిర్యాదులను వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తున్నామని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ అన్నారు. సీతాఫల్ మండిలోని మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌ను అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. బిల్డింగ్ నుంచి పెచ్చులూడిపడుతున్నాయనే విషయాన్ని తెలుసుకొని మరమ్మతు కోసం చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. త్వరగా పనులు మొదలు పెడతామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమిస్తున్నానంటూ వేధింపులు.. కేసు నమోదు

బంజారాహిల్స్, నవంబర్ 1 : ప్రేమ పేరుతో యువతి వెంటపడి వేధిస్తున్న వ్యక్తిపై జూబ్లీహిల్స్ పీఎస్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే.. వెంకటగిరిలో నివాసం ఉంటున్న యువతి గతంలో యూసుఫ్‌గూడలో ఉన్న సమయంలో ఆటోడ్రైవర్ నవాజ్ పరిచయం అయ్యాడు. రోజూ డ్రాప్ చేస్తున్న నవాజ్ ప్రేమిస్తున్నానంటూ నమ్మించి స్నేహం చేశాడు. అతడికి అప్పటికే పెండ్లి అయినట్టు తెలుసుకున్న యువతి దూరం పెట్టింది. అనంతరం వెంకటగిరిలో ఉంటోంది. ఆమె ఫోన్ నంబర్ తెలుసుకుని కాల్స్ చేస్తుండడంతో పాటు వెంబడిస్తూ నరకం చూపిస్తున్నాడు. గది వద్దకు వచ్చి దుర్భాషలాడుతూ పెండ్లి చేసుకోవాల్సిందే అంటూ ఒత్తిడి తెస్తున్నాడు. బలవంతంగా ఆటోలో ఎక్కించుకుని అసభ్యకరమైన మాటలు మాట్లాడుతున్నాడు. ఈ మేరకు బాధితురాలు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం



రిసాలబజార్‌లో కార్మికులకు మిఠాయి అందజేస్తున్న ప్రతినిధులు

కార్మికులకు చీరలను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బొల్లారం, నవంబర్ 1: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బొల్లారం రిసాలబజార్‌లోని మహంకాళి సేవా సంఘ సభ్యులు కంటోన్మెంట్ పారిశుధ్య కార్మికులను సన్మానించి స్వీట్లు అందజేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో వారి సేవలను అభినందించారు. కార్యక్రమంలో ఉమేశ్, ఉదయ్, చిన్నా, పవన్, రాజశేఖర్, సుధాకర్, హేమంత, రాములు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు చీరల పంపిణీ

ఉస్మానియా యూనివర్సిటీ: సమాజానికి పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ యువజన విభాగం గ్రేటర్ అధ్యక్షుడు ఆలకుంట హరి అన్నారు. దీపావళి సందర్భంగా లాలాపేటలో హరి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నేతలు మల్లికార్జున్, శ్రీరాం సంతోష్ పాల్గొన్నారు.

శ్మశానవాటికలో పారిశుధ్య పనులు

బోయిగూడ క్రైస్తవ శ్మశానవాటికలో పారిశుధ్య పనులు చేపట్టిన అధికారులు

బన్సీలాల్‌పేట్, నవంబర్ 1: క్రైస్తవ శ్మశానవాటికలో జరిగే పవిత్ర ఆత్మల దినం (ఆల్ సోల్స్ డే) సందర్భంగా సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాలతో బోయిగూడ శ్మశానవాటికలో జీహెచ్ఎంసీ అధికారులు పారిశుధ్య పనులను చేపట్టారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టామని లక్ష్మర్ జిల్లా సాధన కమిటీ అధ్యక్షుడు జి.పవన్‌కుమార్ గౌడ్ తెలిపారు. కొత్తగా అదనపు ఎల్ఈడీ లైట్లు, గోడకు రంగులు, పారిశుధ్యం పనులను పూర్తి చేశామని, శనివారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే తలసాని ప్రార్థనా కార్యక్రమానికి హాజరవుతారని ఆయన చెప్పారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, కె.వెంకట్, ఎం.సురేశ్, ముక్క శ్రీను, శ్మశానవాటిక ఇన్‌చార్జి జయరాజ్ పాల్గొన్నారు.

పైప్‌లైన్ పనులు వేగవంతం చేయాలి

చిక్కడపల్లి, నవంబర్ 1: గాంధీనగర్ డివిజన్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని లక్ష్మీగణపతి ఆలయం నుంచి ఎస్ఆర్టీ ప్రధాన దారిపై మొదలైన నాలా పైప్‌లైన్ పనులు వేగవంతగా పూర్తి చేయాలని డివిజన్ కార్పొరేటర్ పావని అధికారులకు సూచించారు. అధికారులతో కలిసి కార్పొరేటర్ పనులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ పనులు నత్తనడక కొనసాగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వేగవంతం చేయాలని అన్నారు. బీజేపీ నేత ఎ.వినయ్‌కుమార్, జీహెచ్ఎంసీ డీఈ గీత, ఏఈ అబ్దుల్ సలామ్, వాటర్‌వర్క్స్ డీజీఎం కార్తీక్‌రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేశ్, మల్లేశ్, తదితరలు పాల్గొన్నారు.

నల్లపోచమ్మ ఆలయంలో పూజలు

బొల్లారం, నవంబర్ 1: బోయిన్‌పల్లి బాపూజీనగర్ నల్లపోచమ్మ ఆలయంలో అమవాస్య పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు.

లాల్‌బజార్ మహంకాళి ఆలయంలో

లాల్‌బజార్ మహంకాళి ఆలయంలో బోర్డు మాజీ సభ్యురాలు భాగ్యశ్రీ శ్యామ్‌కుమార్ అమవాస్య పూజల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకొని అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యుడు గౌరీశంకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యశ్వంత్‌కుమార్, రాజు, గోపి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితమే మెస్ చార్జీల పెంపు

కాచిగూడ, నవంబర్ 1: జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేసిన పోరాటాల ఫలితంగా తెలంగాణ ప్రభుత్వం దిగివచ్చి రాష్ట్రంలోని హాస్టళ్ళు, గురుకుల పాఠశాల విద్యార్థుల మెస్ చార్జీలను పెంచిందని..అందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

బొల్లారం, నవంబర్ 1: ద్విచక్ర వాహనంపై వెళ్తున్న దంపతులను లారీ ఢీకొట్టడంతో భర్త అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 31న ఉదయం తెల్లవారు జామున యాప్రాల్ బాలాజీనగర్‌కు చెందిన జి.దయానంద్(58), భార్య లావణ్య ద్విచక్ర వాహనంపై కూరగాయలు కొనేందుకు అల్వాల్ రైతుబజార్‌కు వెళ్లారు. తిరిగి వచ్చే క్రమంలో బొల్లారం చెక్‌పోస్టు నుంచి లోతుకుంట వైపు (టీఎస్ 08యూల్1238) భారీ లారీ ఇసుక లోడ్‌తో వెళుతోంది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న దంపతులు యూటర్న్ తీసుకుంటుండగా ఓజోన్ దవాఖాన వద్ద లారీ డ్రైవర్ గణేశ్‌గౌడ్ నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఢీకొట్టాడు. దీంతో భర్త దయానంద్ అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య కాలు విరిగింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ గణేశ్‌గౌడ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

కరాటేలో సీతాఫల్‌మండి విద్యార్థులకు పతకాలు

సికింద్రాబాద్, నవంబర్ 1: సీతాఫల్‌మండికి చెందిన విద్యార్థులు కరాటే పోటీల్లో బంగారు, రజత, కాంస్య పథకాలు కైవసం చేసుకున్నారు. తమిళనాడులోని తిరుచ్చిలో అక్టోబర్ 26, 27 తేదీల్లో బుడోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 21వ బుడోకాన్ చాంపియన్‌షిప్‌లో సీతాఫల్‌మండి బ్రాంచ్‌కు చెందిన ఆర్సీ కరాటే అకాడమీ విద్యార్థులు ఆరు మెడల్స్‌ను సాధించారు. బాలికల విభాగంలో ఎ.అక్షిత గోల్డ్ మెడల్, బాలుర విభాగంలో సాన్విక, అజ్లాన్, ఎ.సాత్విక్ మూడు రజత పథకాలు, సహస్ర, షేక్‌చంద్ రెండు కాంస్య పతకాలు సాధించారు. టీమ్ కోచ్ రాజేశ్వరి తోపాటు తరుణ్ విజేతలను అభినందించారు.

15వరకు ఎగ్జిబిషన్ పొడిగింపు

మారేడ్‌పల్లి, నవంబర్ 1: అభ్యుదయ గ్రామీణ డ్వాక్రా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ జింఖాన మైదానంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌కు సందర్శకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు దేవకీదేవ శుక్రవారం జింఖానా మైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రదర్శన ఈనెల 15వ తేదీ వరకు పొడిగించినట్టు చెప్పార